# పత్రికా ప్రచురణార్థము

భారత ఎన్నికల సంఘం వారు లోక సభ ఎన్నికలను ఏడు (07) దశలలో నిర్వహించుటకు మరియు తెలంగాణ రాష్ట్రమునకు సంబంధించి మొదటి దశలో నిర్వహించుటకు ఈ దిగువ విధంగా షెడ్యూల్ ను ప్రకటించినారు.

| వరుస సంఖ్య | పోల్ ఈవెంట్స్ | తేదీలు |
|---|---|---|
| 1 | నోటిఫికేషన్ జారీ | 18-03-2019 (సోమవారం) |
| 2 | నామినేషన్లు సమర్పించుటకు చివరి తేది | 25-03-2019 (సోమవారం) |
| 3 | నామినేషన్ల పరిశీలన | 26-03-2019 (మంగళవారం) |
| 4 | నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేది | 28-03-2019 (గురువారం) |
| 5 | పోలింగ్ తేది | 11-04-2019 (గురువారం) |
| 6 | ఓట్ల లెక్కింపు తేది | 23-05-2019 (గురువారం) |
| 7 | ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే తేది | 25-05-2019 (శనివారం) |

వరంగల్ రూరల్ జిల్లాకు సంబంధించి **15-వరంగల్ (యస్.సి) పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలో 104-పరకాల అసెంబ్లీ సెగ్మెంట్** మరియు **16-మహబూబాబాద్(యస్.టి) పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలో 103-నర్సంపేట అసెంబ్లీ సెగ్మెంట్** వున్నాయి. భారత ఎన్నికల సంఘం వారి ఉత్తర్వుల క్రమము **15-వరంగల్ (యస్.సి) పార్లమెంట్ నియోజక వర్గమునకు కలెక్టర్, వరంగల్ అర్బన్ మరియు 16-మహబూబాబాద్ (యస్.టి) పార్లమెంట్ నియోజక వర్గమునకు కలెక్టర్, మహబూబాబాద్ గారలు రిటర్నింగ్ అధికారులుగా** వ్యవహరిస్తారు. కలెక్టర్ కార్యాలయము, వరంగల్ అర్బన్ మరియు కలెక్టర్ కార్యాలయము, మహబూబాబాద్ లలో అట్టి రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను స్వీకరిస్తారు. రెవిన్యూ డివిజన్ అధికారులు, పరకాల మరియు నర్సంపేట గారలు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా నియామకము చేయబడినారు.

భారత ఎన్నికల సంఘం వారు షెడ్యూల్ ప్రకటించిన తేదీ అనగా **10-03-2019 (ఆదివారం)** సాయంత్రం నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్) అమలులోనికి వచ్చింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలు పరచుటకు గాను భారత ఎన్నికల సంఘం సూచనల ననుసరించి అన్ని రకాల తనిఖీ బృందాలను ఏర్పాటు చేయడం జరిగినది.

వరంగల్ రూరల్ జిల్లాలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో పోలింగ్ స్టేషన్ ల వివరములు మరియు తుది జాబితా ప్రకారం ఈ దిగువ విధంగా ఓటర్లుగా నమోదైనారు.

| క్రమ సంఖ్య | అసెంబ్లీ సెగ్మెంట్ | పోలింగ్ కేంద్రముల సంఖ్య | సాధారణ ఓటర్లు | | | | సర్వీస్ ఓటర్లు | | | మొత్తం ఓటర్లు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | పురుషులు | స్త్రీలు | ఇతరులు | మొత్తం | పురుషులు | స్త్రీలు | మొత్తం | |
| 1 | 103-నర్సంపేట | 283 | 110179 | 112964 | 2 | 223145 | 243 | 5 | 248 | 2,23,393 |
| 2 | 104-పరకాల | 238 | 101219 | 104732 | 1 | 205952 | 103 | 2 | 105 | 2,06,057 |
| | | 521 | 211398 | 217696 | 3 | 429097 | 346 | 7 | 353 | 4,29,450 |

**దివి: 01-01-2019 అర్హత తేదీ గల తుది ఓటరు జాబితా దివి: 22-02-2019 నాడు జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రములలో, తహసీల్దారుల మరియు రెవిన్యూ డివిజన్ అధికారుల కార్యాలయములలో ప్రచురించడం జరిగినది.**

Scanned by CamScanner

నేషనల్ ఓటర్ సర్వీస్ పోర్టల్ 'www.nvsp.in' ఓపెన్ చేసి అందులో పేరు కాని, ఓటరు కార్డు ఎపిక్ నెంబరు గాని నమోదు చేస్తే ఓటుందో లేదో తెలుస్తుంది. ఓటు లేకుంటే అందులోనే నమోదు చేసుకొనవచ్చును. అదే విధంగా www.ceotelangana.nic.in ఓపెన్ చేస్తే search your name గల ఆప్షన్ పై క్లిక్ చేస్తే మీ నియోజక వర్గములో మీ ఓటు వుందో లేదో మీ పేరు ఆధారంగా చెక్ చేసుకొనే వెసులుబాటు వుంది.

❖ **టోల్ ఫ్రీ నెం. 1950 - ఓటరు జాబితాలో మీ పేరు ఉందా సరి చూసుకోండి:**

- ❖ మీ ఓటు ఓటరు జాబితాలో నమోదై వున్నదా లేదా తెలుసుకునేందుకు మరియు ఇతర ఎన్నికల వివరాలకు అనగా ఓటరు నమోదు గురించి మరియు ఎన్నికల సమయంలో ఫిర్యాదుల గురించి జిల్లా స్థాయిలో ఓటరు సహాయ కేంద్రము **టోల్ ఫ్రీ నెం. 1950** ఏర్పాటు చేయడం జరిగినది.
- ❖ నామినేషన్ చివరి తేదీకి (10) రోజుల లోపు అనగా 15-03-2019 వరకు ఫారం – 6 సమర్పించి నట్లైతే ఓటరు జాబితాలో మీ పేరు నమోదై లోక సభ ఎన్నికలలో ఓటు వేసేందుకు అవకాశముంటుంది.

## ❖ 'cVIGIL' app:

- 'cVIGIL' app ను గూగుల్ ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకోనండి.
- ఎన్నికల సమయంలో ఎన్నికల నియమావళి ఉల్లంఘనలను మొబైల్ ఆప్ ద్వారా ప్రత్యక్ష ఫోటోలు గాని, వీడియోలు గాని వివరములతో పంపించినట్లైతే, విచారణ చేసి (100) నిముషములలో అట్టి ఉల్లంఘనలపై చర్య తీసుకొనబడుతుంది. ఫిర్యాదు పంపే వారి వివరములు గోప్యంగా వుంచబడుతాయి.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో వున్నందున వరంగల్ రూరల్ జిల్లాలోని పౌరులందరును మరియు అన్ని రాజకీయ పార్టీల వారు ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేంతవరకు భారత ఎన్నికల సంఘం వారి సూచనల క్రమము వ్యవహరించ వలసి వుంటుంది.

- ➢ ప్రైవేటు వ్యక్తులు లేదా వ్యాపారస్తులు ఇతరులు ఎవరైనా రు. 50,000/- మించి డబ్బును తీసుకొని వెళ్ళినట్లయితే అందుకు సంబంధించిన డాక్యుమెంట్లు వెంట వుంచుకొని తనిఖీ బృందాలకు/పోలీస్ వారికి చూపించ వలసి వుంటుంది. డాక్యుమెంట్లు చూపించని పక్షంలో ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన తనిఖీ బృందం సీజ్ చేయడం జరుగుతుంది.
- ➢ రాజకీయ పార్టీల వారు/పోటీ చేసే అభ్యర్థులు/పార్టీ కార్యకర్తలు ఎవరైనా ఓటర్లను ప్రలోభ పరచడం చట్టరీత్యా నేరం. రు. 50,000/- మించి డబ్బును మరియు రు. 10,000/- మించి విలువగల ప్రచార పోస్టర్లు, కరపత్రములు, మద్యం, మత్తు పదార్థములు, ఆయుధములు మరియు ఇతర బహుమానాలు అక్రమ మద్యం వాహనములలో తీసుకొని వెళ్ళినట్లయితే సీజ్ చేయడం జరుగుతుంది.
- ➢ ATM డబ్బును రవాణా చేసే వాహనాల ఏజెన్సీలు బ్యాంకుకు సంబంధించిన డబ్బును మాత్రమే చేరవేయలసి వుంటుంది. అందుకు సంబంధించిన పత్రాలను వెంట వుంచుకొని తనిఖీ బృందాలకు చూపించవలసి వుంటుంది. ఇతరత్రా డబ్బును చేరవేసినట్లైతే సీజ్ చేసి క్రిమినల్ కేసు ఫైలు చేయడం జరుగుతుంది.

కావున జిల్లాలోని పౌరులందరును మరియు రాజకీయ పార్టీల వారు భారత ఎన్నికల సంఘం వారి ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించి ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగానికి సహకరించుటకు కోరనైనది.

జిల్లా ఎన్నికల అధికారి మరియు
కలెక్టర్, వరంగల్ రూరల్

దీని ప్రతి జిల్లా పౌర సంబంధాల అధికారి, వరంగల్ రూరల్ గారికి ఇస్తూ, అన్ని దిన పత్రికలలో ప్రముఖంగా ప్రచురించుటకు కోరనైనది.

దీని ప్రతి అందరు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు

దీని ప్రతి అందరు రెవిన్యూ డివిజన్ అధికారులు/తహసీల్దారులకు తగు చర్య నిమిత్తము.

Scanned by CamScanner